క్లుప్తంగా

పేదింటి బిడ్డకు అండగా వాసవీ, వనితా క్లబ్


పోస్టాఫీస్ పాస్‌బుక్ అందజేస్తున్న క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పేదింటి బిడ్డకు వాసవీ, వనితా క్లబ్‌లు అండగా నిలిచాయి. వివరాలు.. నేరేడుచర్ల పట్టణంలో నిరుపేద కుటుంబానికి చెందిన కందిబండ షబీనా ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఆమె కుమార్తె కందిబండ సాన్విత ఉజ్వల భవిష్యత్ కోసం స్థానిక వాసవీ, వనితా క్లబ్‌ల ఆధ్వర్యంలో మంగళవారం రూ.లక్షను పోస్టాఫీస్‌లో సుకన్య సమృద్ధి యోజన పథకం కింద డిపాజిట్ చేసి పాస్ పుస్తకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ జిల్లా గవర్నర్ రాచకొండ విజయలక్ష్మి, పీఆర్ఓ గరిణె అరుణకుమారి, ఆరోగ్య శిబిరాల ఇన్‌చార్జ్ రాచకొండ శ్రీనివాస్‌రావు, అమ్మకు గౌరవం ఇన్‌చార్జ్ కందిబండ శ్రీనివాస్‌రావు, లక్ష్మీనర్సింహారావు, సుమంత్, కవిత, సుధాకర్, కృష్ణమూర్తి, నటరాజ్, సత్యనారారయణ, సైదయ్య, కోటేశ్వర్‌రావు, అశోక్, లక్ష్మీనారాయణ, ప్రసాద్, యాదగిరి తదితరులు ఉన్నారు.

క్రీడా సామగ్రి అందజేత


పాఠశాలకు క్రీడా సామగ్రి అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

నేరేడుచర్ల : పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు మంగళవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పీఎంజేఎఫ్ లయన్ రేపాల మధన్‌మోహన్ రూ.10 వేల విలువ గల క్రీడా సామని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, నేరేడుచర్ల లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, పోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి, కంభంపాటి కోటేశ్వర్‌రావు, గుండ్రెడ్డి సైదిరెడ్డి, పూర్ణ చంద్రారెడ్డి, నాగేశ్వర్‌రావు, ఉపాధ్యాయులు సైదులు, రహీద్‌ఖాన్, వెంకట్‌రెడ్డి, జానయ్య, వెంకటేశ్వర్లు, మాధవి, శ్రీనివాస్‌రావు, యాదగిరి, నాగమణి, భానుమతి, అన్నపూర్ణ ఉన్నారు.

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ల పట్టివేత

అనంతగిరి: అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మంగళవారం ఉదయం అనంతగిరి పోలీస్ స్టేషన్ పరిధిలోని తమ్మర గ్రామ శివారులో పట్టుకున్నట్లు ఎస్‌ఐ నవీన్‌కుమార్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎన్టీఆర్ కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మండలం మల్కాపురం గ్రామ శివారులోని మున్నేరు వాగు నుంచి తమ్మర గ్రామానికి ఇసుకను అక్రమ రవాణా చేస్తున్నట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రాక్టర్ యజమానులు, డ్రైవర్లపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కాపుగల్లు వద్ద రెండు ఇసుక టిప్పర్లు..

కోదాడరూరల్ : ఏపీ నుంచి తెలంగాణలోకి ఎలాంటి అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న రెండు టిప్పర్లను మంగళవారం కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ అనిల్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. ఏపీలోని ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం హిందుపల్లి ఇసుక రీచ్ నుంచి కూచిపూడి మీదుగా హుజూర్‌నగర్‌కు ఇసుక తరలిస్తున్న రెండు టిప్పర్లను మండలంలోని కాపుగల్లు శివారులో పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్లు అనిల్, నరేష్‌లతో పాటు టిప్పర్ యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

వరి పంట పరిశీలన


పెంచికల్‌దిన్నెలో వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ జావేద్

నేరేడుచర్ల : చలి ప్రభావంతో తక్కువ కాలం వరి పంటకు తల్లి కర్రలు, పిల్ల కర్రలు అధికంగా వచ్చి దిగుబడి తగ్గే ప్రమాదం ఉంటుందని మండల వ్యవసాయ అధికారి జావేద్ అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో చిట్టి రకం వరి సాగు చేస్తున్న పొలాల్లో తల్లి కర్రలు, పిల్ల కర్రలు ఈనుతున్నాయని రైతులు తమ దృష్టికి తీసుకురావడంతో పరిశీలిస్తున్నట్లు తెలిపారు. చలి తగ్గి ఎండలు బాగా కొడితే ఈ సమస్య తొలగుతుందని తెలిపారు. ఆయన వెంట వ్యవసాయ విస్తరణాధికారులు అన్వేష్, నిర్మల, మౌనిక తదితరులు ఉన్నారు.

30న అవగాహన ర్యాలీ

హుజూర్‌నగర్ : జాతీయ భద్రత వారోత్సవాల్లో భాగంగా ఈనెల 30న హుజూర్‌నగర్‌లో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నట్లు హుజూర్‌నగర్ లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ర్యాలీ అనంతరం లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో రవాణ, పోలీస్ అధికారులతో సదస్సు ఉంటుందని పేర్కొన్నారు. వాహనదారులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఎక్కడి చెత్త అక్కడే!


బేతవోలు - జెర్రిపోతులగూడెంలో రోడ్డుపై చెత్త


చిలుకూరు - బేతవోలు రోడ్డు వెంట..

- రోడ్ల వెంటే పారబోత
- దోమల వ్యాప్తి, దుర్వాసనతో ప్రజలకు ఇబ్బందులు
- గ్రామాల్లో నిరుపయోగంగా డంపింగ్ యార్డులు

చిలుకూరు : మండలంలో పారిశుద్ధ్యం పడకేసింది. గ్రామాల్లో ఎక్కడి చెత్తా అక్కడే దర్శనమిస్తోంది. ముఖ్యంగా రోడ్ల వెంట చెత్త పేరుకుపోయింది. చెత్తను పారిశుద్ధ్య సిబ్బంది డంపింగ్ యార్డులకు తరలించకపోవడంతో ప్రజలు రోడ్ల వెంట పడేస్తున్నారు. దీంతో ప్రయాణికులు దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఖాళీ కొబ్బరి బోండాలు సైతం రోడ్ల వెంటే వేస్తుండడంతో వర్షాకాలంలో వాటిల్లో నీరు నిల్వ ఉండి దోమలు వ్యాప్తి చెందుతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలన్న ఉద్దేశంతో గత ప్రభుత్వంలో ప్రతి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ పథకం కింద చెత్త డంపింగ్ యార్డులు ఏర్పాటు చేశారు. ప్రారంభంలో ట్రాక్టర్ల ద్వారా ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించి డంపింగ్ యార్డుకు తరలించారు. క్రమంగా ప్రభుత్వం మారడం, అధికారుల పాలన కొనసాగుతుండడంతో పారిశుద్ధ్యంపై పట్టింపే కరువైంది. ప్రధానంగా చిలుకూరు నుంచి బేతవోలు వెళ్లే రోడ్డు, బేతవోలు నుంచి జెర్రిపోతులగూడెం రోడ్డు, రామాపురం వెళ్లే రోడ్డు, ఆర్లెగూడెం రోడ్డు వెంట చెత్త ఇష్టానుసారంగా పడేస్తున్నారు.

నిరుపయోగంగా డంపింగ్ యార్డులు..

గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెత్త డంపింగ్ యార్డులు నిరుపయోగంగా మారాయి. డంపింగ్ యార్డులు నిర్మించిన కొత్తలో తడి, పొడి చెత్త వేరు చేసి కంపోస్టు ఎరువు తయారు చేశారు. ఆ ఎరువును నర్సరీల్లో మొక్కలకు ఉపయోగించారు. క్రమక్రమంగా డంపింగ్ యార్డుల నిర్వహణను పట్టించుకోకపోవడంతో అవి కూడా నిరుపయోగంగా మారాయి. గ్రామాల్లో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ, వైద్యశాఖ అధికారులు స్పందించి రోడ్ల వెంట చెత్తను డంపింగ్ యార్డులకు తరలించి, బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

చెత్త తరలించాలని ఆదేశిస్తాం



గ్రామాల్లో డంపింగ్ యార్డులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి వచ్చేలా చూస్తాం. రోడ్ల వెంట చెత్త లేకుండా పరిశుభ్రం చేయిస్తాం. గ్రామాల్లో ట్రాక్టర్ ద్వారా ఇంటింటికీ వెళ్లి చెత్త సేకరించేలా తగు చర్యలు తీసుకుంటాం.
– జగదీష్, ఇన్‌చార్జ్ ఎంపీడీఓ, చిలుకూరు

సమాజసేవలో వాసవీ క్లబ్ ముందుండాలి


నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామారావు

కోదాడ : కోదాడ వాసవీ క్లబ్ ప్రజాసేవలో ఎల్లప్పుడూ ముందుండాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వంగవేటి రామారావు కోరారు. మంగళవారం కోదాడలోని వాసవీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కోదాడ వాసవీ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి రామారావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కోదాడ వాసవీ క్లబ్ నూతన అధ్యక్షుడిగా సేకు శ్రీనివాసరావు, కార్యదర్శిగా పత్తి నరేందర్, కోశాధికారిగా వెంపటి ప్రసాద్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బెలిదే భరత్, వంగవేటి నాగరాజు, పబ్బా గీత, చల్లా విజయ్‌శేఖర్, చల్లా లక్ష్మీనర్సయ్య, ఇమ్మడి సతీష్‌బాబు, బండారు శ్రీనివాసరావు, దేవరశెట్టి శంకర్, చుండూరు నాగమల్లేశ్వరావు, సాయి, సతీష్, రామారావు, కిరణ్, అఖిల్‌సాయి. తదితరులు పాల్గొన్నారు.

యువత చెడు వ్యసనాలకు బానిసవ్వొద్దు

- కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి


అనంతగిరి : అవగాహన సదస్సులో మాట్లాడుతున్న కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి

అనంతగిరి : యువత చెడు వ్యసనాలకు బానిస కావొద్దని కోదాడ డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అనంతగిరి మండల కేంద్రంలోని అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలు, మాదక ద్రవ్యాల నివారణపై నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ప్రతి విద్యార్థి సామాజిక భద్రతపై అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలన్నారు. మాదక ద్రవ్యాల నిర్మూలనకు కృషి చేయాలని, తద్వార మెరుగైన సమాజాన్ని దేశ భవిష్యత్‌కు అందించవచ్చునన్నారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ, కోదాడ రూరల్ సీఐ రజితారెడ్డి, ఎస్‌ఐ నవిన్‌కుమార్, కళాశాల వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, పాండురంగ ప్రసాద్, భూపతి, ఎంవీ శివప్రసాద్, జాతీయ సేవ సంస్థ కోఆర్డినేటర్ వెంకటేశ్వరరావు, పోలీస్ కళా బృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, కృష్ణ, నాగార్జున, ఈశ్వరాచారి, గురులింగం, సిబ్బంది పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానంతోనే ఉద్యోగులకు భద్రత


నిరసన వ్యక్తం చేస్తున్న ఉపాధ్యాయులు

కోదాడ : కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీం, యూనిఫైడ్ పెన్షన్ స్కీంలను రద్దు చేసి పాత పెన్షన్ స్కీం (ఓపీఎస్)ను అమలు చేయాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు బడుగుల సైదులు కోరారు. కేంద్ర ఆర్థికశాఖ యూనిఫైడ్ పెన్షన్ స్కీంపై జారీ చేసిన నోటిఫికేషన్‌ను ఖండిస్తూ మంగళవారం కోదాడ బాలుర పాఠశాల వద్ద ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ తరువాత ఉద్యోగి సామాజిక భద్రతకు ఓపీఎస్ ఒక్కటే మార్గమని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముక్తార్, వేణుకుమార్, జానకిరామ్, శ్రీనివాసరావు, రవి, జానీవియా, బాలస్వామి, సరిత, పద్మ, అశోక్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

లింగమంతుల జాతరకు రూ.25 లక్షలు మంజూరు


మంత్రి ఉత్తమ్‌తో అమరవరం గ్రామస్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని అమరవరంలో ఉన్న లింగమంతుల గట్టు జాతర ఫిబ్రవరి 17వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా రాష్ట్ర భారీ నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అమరవరం గ్రామస్తులు మంగళవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిసి జాతరకు నిధులు మంజూరు చేయాలని కోరారు. దీంతో మంత్రి వెంటనే డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ. 25 లక్షలు మంజూరు చేయించినట్లు ఆలయ కమిటీ చైర్మన్ మద్దుల కృష్ణ తెలిపారు. కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కర్నాటి వీరనాగిరెడ్డి, మాజీ సర్పంచ్ ఉస్తెల గురువారెడ్డి, కమిటీ సభ్యులు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం


మంద కృష్ణమాదిగ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు

మునగాల : ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగకు పద్మశ్రీ అవార్డు దక్కడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు గుడిపాటి కనకయ్య ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో కృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ నాయకులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా, మండల నాయకులు మాట్లాడారు. మంద కృష్ణమాదిగ గత 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసి ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధించారని కొనియాడారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎమ్మెస్పీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, పాతకొట్ల నాగరాజు మాదిగ, వికలాంగుల హక్కుల పోరాట సమితి జిల్లా అధికార ప్రతినిధి పేరెల్లి బాబు, లంజేపల్లి శ్రీను, మొలుగూరి వెంకటేశ్వర్లు, తాళ్లపాక వీరబాబు, మేరిగ వెంకటేశ్వర్లు, వీరబాబు, బాబు, అర్జున్ పాల్గొన్నారు.

రైతులకు సత్వర సేవలందించడమే లక్ష్యం


చిల్లేపల్లి వద్ద చెక్ పోస్టును ప్రారంభిస్తున్న మార్కెట్ చైర్మన్ విజయలక్ష్మి

నేరేడుచర్ల : రైతులకు సత్వర సేవలు అందించడమే ప్రధాన లక్ష్యమని నేరేడుచర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ బెల్లంకొండ విజయలక్ష్మినర్సింహారావు అన్నారు. మంగళవారం నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి వద్ద నూతనంగా నిర్మించిన చెక్ పోస్టు గదిని ఆమె ప్రారంభించి మాట్లాడారు. చెక్ పోస్టు వద్ద రైతులకు కావాల్సిన మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తాళ్ల సురేష్‌రెడ్డి, డైరెక్టర్‌లు మచ్చ శ్రీను, అనిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, దండ సంజీవరెడ్డి, బాలారెడ్డి, మార్కెట్ కార్యదర్శి సన్నీ, సూపర్‌వైజర్ ఎండీ సమియెద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామికి ఆకుపూజ


గోపాలపురంలో పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని బూరుగడ్డలో ఉన్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి, గోపాలపురంలోని శ్రీఆంజనేయస్వామి ఆలయాల్లో మంగళవారం ఆంజనేయస్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం, ఆకు పూజ, గంధ సింధూరం నిర్వహించారు. ఆలయ చైర్మన్ యరగాని గురవయ్యగౌడ్, ఈవోలు ఎంపీ లక్ష్మణరావు, చలపతి, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

రైతు మహాధర్నాకు తరలివెళ్లిన బీఆర్‌ఎస్ శ్రేణులు


హుజూర్‌నగర్ నుంచి నల్లగొండకు వెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

హుజూర్‌నగర్ : కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా మంగళవారం నల్లగొండలో నిర్వహించిన రైతు మహాధర్నాకు హుజూర్‌నగర్ నుంచి బీఆర్‌ఎస్ నాయకులు తరలివెళ్లారు. మాజీ జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, బీఆర్‌ఎస్ పట్టణ ప్రధాన కార్యదర్శి బి.అమర్‌గౌడ్, డాక్టర్ కేఎల్‌ఎన్ రెడ్డి, అబ్దుల్ నబి, వీరన్న, కొండారెడ్డి, అంజిరెడ్డి, ధనమూర్తి తదితరులున్నారు.

నేరేడుచర్ల : రైతు మహాధర్నాకు నేరేడుచర్ల మండలం నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, చిత్తలూరి పెద్ద సైదులు, మాజీ ఎంపీపీ చెన్నబోయిన సైదులు, మార్కండేయ తదితరులున్నారు.

మఠంపల్లి : రైతు ధర్నాకు యాతవాకిళ్ల నుంచి బీఆర్‌ఎస్ పార్టీ మండల నాయకులు కోలహలం కృష్ణంరాజు, లక్ష్మీనర్సింహరాజు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

గరిడేపల్లి : రైతు మహాధర్నాకు మండలం నుంచి పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణనాయక్, కడియం వెంకట్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ శంభిరెడ్డి, ప్రమీల వెంకటనారాయణ, రామ్ సైదులు, భాస్కర్, రామారావు, శోభన్‌బాబు తదితరులు తరలివెళ్లారు.

వాహనాల ధ్రువ పత్రాలు తప్పనిసరి


మునగాల : విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ జిలానీ


వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్

కోదాడరూరల్ : వాహనదారులు తప్పనిసరిగా తమ వాహనాల ధ్రువ పత్రాలను కలిగి ఉండాలని ట్రాఫిక్ ఎస్‌ఐ మల్లేష్ సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మసోత్సవాల్లో భాగంగా మంగళవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన కల్పించి మాట్లాడారు. డ్రైవింగ్ చేసేవారు లైసెన్స్, ఆర్‌సీ కార్డు, పొల్యూషన్ పత్రాలు కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ శ్రీనివాసరావు, హెడ్ కానిస్టేబుల్ ఖయ్యుం, తిరపతి, శ్రీనివాస్, ఉన్నారు.

రోడ్డు భద్రత నియమాలపై అవగాహన

మునగాల : రోడ్డు భద్రత నియమాలపై ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని కోదాడ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ షేక్ జిలానీ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని న్యూప్రజ్ఞ హైస్కూల్‌లో విద్యార్థులకు రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలపై ప్రయాణించేటప్పుడు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాసం చాని కృష్ణమూర్తి, నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందించాలి

మునగాల : ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన నిరుపేదలకు అందేలా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని నర్సింహాపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు డాక్టర్ వేమూరి సత్యనారాయణ కోరారు. మంగళవారం ఆయన మునగాలలో విలేకరులతో మాట్లాడారు. ఆరు గ్యారంటీల అమలులో ప్రభుత్వం కాలయాపన చేస్తూ రాష్ట్ర ప్రజలను మోసం చేస్తుందన్నారు. కొత్త రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల పథకాలను మండలానికి ఒక గ్రామానికే పరిమితం చేయడం సమంజసం కాదన్నారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలని, లేకుంటే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.

హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ సభ్యుడిగా సుమన్



నియామకపత్రం అందుకుంటున్న సుమన్

మునగాల : హ్యూమన్ రైట్స్, యాంటీ కరెప్షన్ అసోసియేషన్ సభ్యుడిగా మునగాల మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారుడు రాయిరాల సుమన్ నియమితులయ్యారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో జరిగిన సమావేశంలో అసోసియేషన్ జాతీయ అధ్యక్షుడు గుండారెడ్డి మల్లికార్జునరెడ్డి చేతుల మీదుగా సుమన్ నియామకపత్రం అందుకున్నారు.

బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడిగా మల్లేపల్లి వెంకటేష్

అనంతగిరి : మండలంలోని అమీనాబాద్ గ్రామానికి చెందిన మల్లేపల్లి వెంకటేష్ బీఆర్‌ఎస్ పార్టీ గ్రామ యూత్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. మంగళవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ.. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే మల్లయ్యయాదవ్‌కు, పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

యూత్ కాంగ్రెస్ కార్యవర్గం ఎన్నిక

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురంలో మంగళవారం యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ శాఖ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అల్లుబెల్లి మాధవరెడ్డి, ఉపాధ్యక్షుడిగా జంగిలి వీరబాబు, ప్రధాన కార్యదర్శిగా పప్పుల రాజకుమార్, 10 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. సమావేశంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గుండు మహీందర్, కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు ముదిరెడ్డి నళిణి, వెంకటరెడ్డి, అల్లుబెల్లి గుర్వారెడ్డి, నాగిరెడ్డి లింగారెడ్డి, పాల్గొన్నారు.

'అర్హులకు అందని సంక్షేమ పథకాలు'

మునగాల : ప్రభుత్వం అమలు చేస్తున్న కొత్త నాలుగు సంక్షేమ పథకాలు మునగాల మండలంలో అర్హులైన నిరుపేదలకు అందడం లేదని బీసీ యువజన సంఘం కోదాడ నియోజకవర్గ అధ్యక్షుడు గడ్డం లక్ష్మీనారాయణ అన్నారు. మంగళవారం మునగాలలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. అధికారులు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పునఃపరిశీలించి అర్హులైన పేదలకు పథకాలు అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. బీసీ యువజన సంఘం నాయకులు పవన్, సతీష్, మహేష్ పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నడిగూడెం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సీఐటీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి భవన నిర్మాణ కార్మికుడు సంక్షేమ బోర్డులో తమ పేరు నమోదు చేసుకోవాలన్నారు. జిల్లా కమిటీ సభ్యుడు వల్లెపు శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తిరుమలేష్, ఉపేందర్, వీరబాబు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నడిగూడెం : కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మకు మంగళవారం మాల మహానాడు మండల నాయకుడు కొమ్ము రమేష్ అభినందనలు తెలిపి సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వేపూరి సుధీర్, సన్నీ, వినోద్, సోనీ, శ్రీను, శ్రీరామ్ పాల్గొన్నారు.

గుండెపోటుతో కాంగ్రెస్ నాయకుడు మృతి

నడిగూడెం : మండలంలోని రామాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ నేలమర్రి వెంకటమ్మ భర్త, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ప్రసాద్ (67) మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులున్నారు. ఆయన మృతదేహాన్ని పలువురు నాయకులు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో పీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, కోదాడ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వేపూరి తిరుపతమ్మ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బూతుర్కారి వెంకటరెడ్డి, ఎమ్మార్పీఎస్ నాయకులు వేపూరి రాజు, మిట్టగణుపుల మోషె, వేపూరి సుధీర్, శ్యామ్, తదితరులు ఉన్నారు.

బాయమ్మ మృతికి సంతాపం

హుజూర్‌నగర్ :పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన అసోదు బాయమ్మ (80) మంగళవారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె మృతి పట్ల మాల మహానాడు కమిటీ సభ్యులు సంతాపం తెలిపారు.

నిధులు మంజూరుపై హర్షం

గరిడేపల్లి : గరిడేపల్లి నుంచి సర్వారం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 4 కోట్ల 40 లక్షలు నిధులు మంజూరు కావడం పట్ల మాజీ జెడ్పీటీసీ పెండెం శ్రీనివాస్‌గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గరిడేపల్లి నుంచి వెంకట్రాంపురం బీటీ రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షల నిధులు మంజూరైనట్లు తెలిపారు. రోడ్డు సమస్యలను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేయించడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

'బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలి'

మునగాల : మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, గద్దర్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యల పట్ల యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి అభ్యంతరం వ్యక్తం చేశారు. మంగళవారం మునగాలలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్నామనే అహంకారంతో నోటికి ఏది వస్తే అది మాట్లాడితే యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు ఊరుకునేది లేదని అన్నారు. బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకోవాలని సాయి హెచ్చరించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

చిలుకూరు : చిలుకూరు మండల కేంద్రానికి చెందిన మరీదు అంజమ్మకు ప్రభుత్వం నుంచి మంజూరైన రూ.43 వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెకు స్థానికంగా అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యడవెల్లి పుల్లారావు, కొల్లు నాగయ్య పాల్గొన్నారు.

బాధితుడికి ఆర్థికసాయం

నడిగూడెం : మండలంలోని కాగితరామచంద్రాపురం గ్రామానికి చెందిన బాణాల శ్రీనివాస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మంగళవారం కాగితరామచంద్రాపురం సింగిల్ విండో చైర్మన్ గోసుల రాజేష్.. శ్రీనివాస్‌కు ఐదు వేల రూపాయల ఆర్థికసాయం అందజేశారు.